ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీకాకుళం
జిల్లా వార్తలు
సోమవారం 22 జనవరి 2024



చంద్రబాబు టెక్కలి పర్యటన వాయిదా

టెక్కలి, జనవరి 21: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టెక్కలి పర్యటన వాయిదా పడింది. రా..కదలిరా కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీన టెక్కలిలో చంద్రబాబు పర్యటన ఖరారు అయింది. అయితే, అనివార్య కారణాలతో ఆయన పర్యటన ఆగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారంలో టెక్కలిలో పర్యటించే అవకాశాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.


అంతా రామమయం

- జిల్లాలో ఎన్నో పురాతన రామాలయాలు
- నేడు ప్రత్యేక పూజలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు

అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ఠ కోసం దేశమంతా ఎదురుచూస్తుండగా ప్రత్యేక పూజలకు జిల్లాలోని రామాలయాల్లో సర్వం సిద్ధమయ్యాయి. ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు.. తిరువీధి వేడుకలు.. భజనలు.. రామ భక్తుల కోలాటాలు సోమవారం జరుగనున్నాయి. అంతా రామమయం కానుంది. జిల్లాలో అనేక పురాతన రామాలయాలు ఉన్నాయి. వాటన్నింటా ప్రత్యేక పూజలు జరగనున్నాయి. వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవులో వెలసి యున్న రామాలయానికి 300 ఏళ్ల చరిత్ర ఉంది. నరసన్నపేట మండలం మాకివలస గ్రామంలో సీతారామస్వామి ఆలయాన్ని 1903లో నిర్మించినట్లు శిలాఫలకాలు ద్వారా తెలుస్తుంది. గార మండలం కళింగపట్నంలో పవిత్ర వంశధార నది ఒడ్డున ఉన్న కోదండరామస్వామి వారికి శతాబ్దాల చరిత్ర ఉంది. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న కోదండ రామాలయానికి పురాతన చరిత్ర ఉంది. ఈ ఆలయాన్ని సుమారు 200 ఏళ్ల క్రితం నిర్మించారని, అయోధ్య నుంచి నాటు బండ్ల మీద సీతా రామ విగ్రహాలను శ్రీకాకుళం తీసుకొచ్చి ప్రతిష్ఠించినట్లు అర్చకులు చెబుతున్నారు. ఇచ్ఛాపురంలో ఏకైక రామాలయంగా ఉన్న కోదండరామస్వామి దేవాలయానికి 150 ఏళ్ల చరిత్ర ఉంది. అప్పట్లో జమిందార్లు అయిన ప్రత్తి వంశీకులు ఈ ఆల యాన్ని నిర్మించినట్లు శిలాఫలకాల ద్వారా తెలుస్తుంది. పలాస, కాశీబుగ్గ జంటపట్టణాలకు చెందిన మార్వాడీ విష్ణు సమాజ్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న సీతారామాలయం నుంచి జంట పట్టణాల్లో శ్రీరాముడి చిత్రపటాన్ని ఊరేగించారు. జై శ్రీరామ్ నినాదాలు చేస్తు కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

-శ్రీకాకుళం (ఆంధ్రజ్యోతి)

మరిన్ని వార్తలు 7లో





వజ్రపుకొత్తూరు: నువ్వలరేవులోని రామాలయం..



శ్రీకాకుళంలోని కోదండ రామాలయం



పలాస: జంట పట్టణాల్లో భారీ ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

సమయం లేదు మిత్రమా!

- రానున్న 80 రోజులు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపు



పార్టీలో చేరిన వారితో అచ్చెన్నాయుడు

టెక్కలి, జనవరి 21: 'రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. జగన్‌కు తెలిసిందల్లా టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులపై అక్రమకేసులు బనాయించడం, జైలులో పెట్టడం. ఎన్నికలకు సమయం లేదు మిత్రులారా. మరో 80 రోజులు గడువు మాత్రమే ఉంది. ప్రతీ కార్యకర్త కష్టపడండి. రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమే'నని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం రాత్రి నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- 'వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు, వ్యాపార, ఉద్యోగ వర్గాలకు తీరని అన్యాయం జరిగింది. నిరుద్యోగ యువతకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ గాలిలో కలిసిపోయింది. అప్పులు తెచ్చి దొరికినది దోచుకుంటున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జాడలేదు. గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వ్యవహారశైలితో రాష్ట్రానికి వచ్చిన అనేక పరిశ్రమలు వెనక్కు వెళ్లిపోయాయి. నాశిరకం మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అక్వా రంగాన్ని కుదేలు చేశారు. అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించి వికృత చేష్టలకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రజాప్రతినిధులు రూ.కోట్లకు పడగెత్తారు. జగన్‌రెడ్డి నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలకు మోసం చేశారు.' అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పినకాన అజయ్‌కుమార్, మళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు..

నందిగాం మండలం హర్షబాడ పంచాయతీకి వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వార్డు సభ్యుడు జొన్న ధర్మారావుతో పాటు కార్యకర్తలు బూరె కృష్ణారావు, బూరె ఫల్గుణరావు, లంక సూర్యనారాయణ, బూరె భుజంగరావు, ప్రసాదరావు, డోల సంతోష్‌కుమార్, వాసునాయుడు, సవర జగదీష్, గోపాలరావు, పోలాకి ఢిల్లేశ్వరరావు, షణ్ముఖరావు, నందిగాం గోవింద రావు, డోల శ్రీనివాసరావు, డొక్క కృష్ణారావు, బూరె భాస్కరరావు, మన్మధరావు తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి అచ్చెన్నాయుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గంలో టీడీపీ చేసిన అభివృద్ధి తప్ప ఈ ఐదేళ్లలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వానికి సమాధి కట్టాలని, ఇవే చివరి ఎన్నికలు కావాలని అన్నారు. తామంతా వైసీపీ ప్రభుత్వ చేష్టలకు విసిగి వేసారిపోయి తెలుగుదేశం పార్టీలో చేరామని హర్షబాడకు చెందిన పలువురు వైసీపీ నాయకులు వెల్లడించారు.

దువ్వాడ మాకొద్దు?

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా శ్రీనివాస్‌ను ఎలా నియమిస్తారు?
- వెంటనే తప్పించాలంటూ వైసీపీ శ్రేణుల తీర్మానం
- అధిష్ఠానం నిర్ణయంపై ధిక్కార స్వరం
- వాణికే టిక్కెట్ కేటాయించాలని డిమాండ్



ఆకాశలక్కవరంలో దువ్వాడకు వ్యతిరేకంగా సమావేశమైన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

టెక్కలి/సంతబొమ్మాళి, జనవరి 21: టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వ యకర్తగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను అధిష్ఠానం నియమించడాన్ని ఆ పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. శ్రీనివాస్‌ను ఎలా నియమిస్తారని, ఆయన తమకు వద్దని బహిరంగంగానే టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి నాయకులు ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. సమన్వయకర్తగా దువ్వాడ వాణిని తొలగించి శ్రీనివాస్‌ను అధిష్ఠానం నియమించడంతో టెక్కలి మండలానికి చెందిన వైసీపీ నాయకులు టెక్కలిలోని ఓ ప్రాంతంలో రెండు రోజుల కిందట సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారు శ్రీనివాస్‌పై ధిక్కార స్వరం వినిపించి నట్లు తెలుస్తుంది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అలాగే కోటబొమ్మాళి మండలంలోని కొందరు వైసీపీ ముఖ్యనాయకులు సైతం ఆదివారం సమావేశమై ఎమ్మెల్సీ దువ్వాడపై చిందులు తొక్కారు. గతంలో తమను ఛీదరించి ఇప్పుడు చేరదీసే ప్రయత్నం చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. మొన్నటి వరకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న దువ్వాడ వాణి టెక్కలి మండలంలో వైసీపీ శ్రేణులను ఏకతాటిపై నిలిపి అందరినీ కలుపుకుని పార్టీని ముందుకు నడిపించారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఆమెను కాదని ఎమ్మెల్సీగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్‌కు అధిష్ఠానం టెక్కలి నియోజక వర్గ సమన్వయకర్తగా బొట్టు పెట్టడం తమకు రుచించడం లేదని పలువురు వైసీపీ ముఖ్యానాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. టెక్కలిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎక్కువ మంది టెక్కలి జడ్పీటీసీగా ఉన్న వాణికే సమన్వయకర్తగా ప్రకటిస్తూ అసెంబ్లీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కాగా, తాజా పరిణామాలతో వైసీపీ క్యాడర్ కొంత డోలామయంలో పడ్డారు. రౌండ్ టేబుల్ సమావేశం తీరుపై ఎమ్మెల్సీ దువ్వాడ అభిమానులు గుర్రుగా ఉన్నట్లు సమాచారం.

బాధ్యతల నుంచి తప్పించాలి..

టెక్కలి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రకటించడంపై సంతబొమ్మాళి మండలానికి చెందిన నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఆకాశ లక్కవరంలో దువ్వాడకు వ్యతిరేకంగా 13 మంది సర్పంచ్‌లు, 9 మంది ఎంపీటీసీలు సమావేశమయ్యారు. నియోజకవర్గ బాధ్యతల నుంచి దువ్వాడను తప్పించాలని తీర్మానం చేశారు. గడచిన నాలుగున్నర ఏళ్లుగా నాయకులు, కార్యకర్తలను విస్మరించి ఇప్పుడు ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకొని దువ్వాడ వస్తారని ప్రశ్నించారు. తన కుటుంబాన్నే పట్టించుకోని వ్యక్తి ప్రజలను ఏం పట్టించుకుంటాడని ఎద్దేవా చేశారు. దువ్వాడ వాణికి బాధ్యతలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మూలపేట పోర్టుపై నియంతృత్వ పోకడలు..

మూలపేట పోర్టుపై శ్రీనివాస్ నియంతృత్వ పోకడలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండిపడ్డారు. స్థానికులకు ఉపాధి కల్పించకుండా పోర్టు కాంట్రార్ల సొమ్మును దువ్వాడ తన ఖాతాలో వేయించుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. లేకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. దువ్వాడకు సహకరించే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సుగ్గు పుణ్యవతి, వైసీపీ మండల అధ్యక్షుడు జీరు బాబూరావు, నాయకులు సుగ్గు రామిరెడ్డి, బి.మోహన్‌రెడ్డి, కె.అప్పారావు, భూషన్‌రెడ్డి, కొళ్ల భాస్కరరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



టెక్కలిలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వైసీపీ ముఖ్యనాయకులు

రేపు జిల్లాకు షర్మిల రాక

- సిక్కోలు నుంచే పర్యటన ప్రారంభం
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం



శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి/ఇచ్ఛాపురం, జనవరి 21: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జిల్లా పర్యటన ఖరారైంది. మంగళవారం ఆమె శ్రీకాకుళం జిల్లాకు వస్తున్నారు. పీసీసీ పగ్గాలు చేపట్టిన తర్వాత తొలి పర్యటన సిక్కోలు నుంచే ప్రారంభిస్తున్నారు. మంగళవారం ఉదయం 7.30 గంటలకు రణస్థలం చేరుకుంటారు. అక్కడి నుంచి ఇచ్ఛాపురానికి బయలుదేర నున్నారు. ఈ మధ్యలో ఉన్న వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఆమె పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఇచ్ఛాపురం చేరుకోనున్నారు. అక్కడ సురంగిరాజా మైదానం ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విజయ స్థూపం వద్ద ఆమె నివాళులు అర్పించనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అనంతరం మణికంఠ ఎల్‌మ్యాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న ఆర్‌జే ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, పట్టణ ఇన్‌చార్జి అలీంఖాన్ తెలిపారు. కాగా, దాదాపు పదేళ్ల తర్వాత షర్మిల రాకతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆమెకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిరసించి.. నినదించి..

- జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల నిరసనలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ఇచ్ఛాపురం/మందస/కోటబొమ్మాళి, జనవరి 21: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా వారు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీ, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఇచ్ఛాపురంలో ఒంటికాళ్లపై నిల్చొని సూర్య నమస్కారాలు చేస్తూ ముఖ్యమంత్రి మనసు మార్చాలని సూర్య భగవానుడ్ని వేడుకున్నారు. మందసలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కోటబొమ్మాళి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సీఐటీయూనాయకుడు దుంపల సుదర్శన ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు నిరసన దీక్ష చేపట్టారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్మా చట్టం ప్రయోగించి, నోటీసులు ఇచ్చి తమను భయందోళనకు గురి చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. తెలంగాణ కంటే రూ.వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తామని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీల అరెస్టు

ఇచ్ఛాపురం/నందిగాం: చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఇచ్ఛాపురానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు విజయవాడ వెళ్లేందుకు ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్‌కు బయలు దేరారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ ఇమ్మాన్యువల్ రాజు, పట్టణ ఎస్ఐ కె.గోవిందరావు వారిని అడ్డుకున్నారు. పోలీసులను తప్పించుకొని పరుగులు తీసిన అంగన్‌వాడీలను వెంబడించి అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన అంగన్‌వాడీలు బస్టాండ్ జంక్షన్ వద్ద ఎర్రన్న కూడలిలో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు ధర్నా చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దీంతో సీఐ మహిళా పోలీసుల సహాయంతో అంగన్‌వాడీలను బలవంతంగా అరెస్టు చేసి ఆటోల్లో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. ఈ సమయంలో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. స్టేషన్ వద్ద ముఖ్యమంత్రికి, పోలీసులకు వ్యతరేకంగా అంగన్‌వాడీలు నినాదాలు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా 316మంది అంగన్‌వాడీలను బైండోవర్ చేసి సొంత పూచీకత్తుపై విడిచిపెట్టినట్లు సీఐ తెలి పారు. చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా నందిగాం మండలంలోని చిన్నతామరాపల్లి, తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు పోలీసులు నోటీసులు అందించారు.



పోలీసులు, అంగన్‌వాడీల మధ్య తోపులాట



ఇచ్ఛాపురం: సూర్య నమస్కారాలు చేస్తున్న అంగన్‌వాడీలు



అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: నిరసన తెలుపుతున్న దృశ్యం



మందసలో నినాదాలు..



నందిగాం: చిన్నతామరాపల్లిలో అంగన్‌వాడీ కార్యకర్తకు నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్



చరితకు సాక్ష్యాలు.. రాములోరి ఆలయాలు

'అంతా రామమయం.. జగమంతా రామమయం' అంటూ కీర్తించబడుతున్న శ్రీరాముని ఆలయాలు నిత్య శోభా యమానంగా విరాజిల్లుతున్నాయి. జిల్లాలో శతాబ్దాల కిందట నిర్మితమైనవి కొన్ని అయితే.. జీర్ణోద్ధరణ చేసుకుని మరికొన్ని ఆలయాలు నేటికీ నిత్యపూజలందుకుంటున్నాయి. చరితకు సాక్ష్యాలుగా.. నిత్య పూజలకు నిలయాలుగా భక్తులను పునీతులను చేస్తున్నాయి. సీతారాముల ఆలయాలు.. అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో జిల్లాలోని పలు పురాతన సీతారాముల ఆలయాలపై ప్రత్యేక కథనం... -ఆంధ్రజ్యోతి బృందం

అయోధ్య నుంచి నాటు బళ్లపై విగ్రహాలు తెచ్చి



శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న శ్రీ కోదండ రామాలయం సుమారు మూడు వందల సంవత్సరాల కిందట నిర్మించినది. నాడు ఆళ్వారుల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగినట్లు పూర్వీకుల నుంచి ఒక కథనం ప్రచారంలో ఉంది. 1826లో అయోధ్య నుంచి నాటు బళ్లపై సీతా రాముల పాలరాతి విగ్రహాలు తీసుకువచ్చి ఇక్కడ ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలకే నేటికీ నిత్యపూజలు చేస్తున్నారు. అద్దమణుగుల వెంకన్న పంతులు అనే భూస్వామి ఈ ఆలయంతో పాటు పేదలకు, అనాథలకు అన్న ప్రసాద వితరణ చేసేందుకు గాను వేలాది ఎకరాల భూమిని దానం చేసి సత్రంను నిర్మించారు. నాటి నుంచి వారి ఆశయాల మేరకు దేవదాయశాఖ కొద్దిమేర పేదలకు అన్నదానం చేస్తోంది. అందుకే ఈ ఆలయం పక్కన అద్దమణుగుల వెంకన్న పంతులు సత్రం ఉంది. అద్దమణుగుల వెంకన్న పంతులు, వెంకు బాయమ్మ, వారి కుమార్తెల విగ్రహాలు నేటికీ ఆలయంలో ఉన్నాయి. ఈ ఆలయంలో గడచిన 80 ఏళ్ల నుంచి మహేంద్రాడ రమణాచార్యులు, ఆయన కుమారుడు అప్పలాచార్యులు స్వామి సేవలో పునీతమయ్యారు. ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు, ఆధ్యాత్మికవేత్త ఆరవెల్లి లక్ష్మీ నారాయణాచార్యులు ఈ ఆలయానికి సుమారు 40 ఏళ్ల పాటు స్థానాచార్యులుగా ఉండి ఆలయ పురోభివృద్ధికి విశేష కృషి చేశారు. దేవదాయశాఖ అధీనంలో ఉన్న ఈ ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు, ధనుర్మాసోత్సవాలు ఏటా నిర్వహిస్తున్నారు.

రామకోటి స్థూపం ప్రతిష్ఠ


త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వారు దేశ వ్యాప్తంగా 108 రామకోటి స్థూపాలను ప్రతిష్ఠించారు. వీటిలో శ్రీకాకుళం జిల్లాలో కోదండ రామాలయంలో రామకోటి స్థూపం ఒకటి. శ్రీరామనామం లిఖిత పుస్తకాలను ఇందులో నిక్షిప్తం చేశారు. నేటికీ ఈ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి భక్తులు తరిస్తున్నారు. అలాగే శ్రీకూర్మంలోని కూర్మనాథ దేవాలయం, ఆమదాల వలస సీతారామాలయంలోనూ ఈ రామకోటి స్థూపాలను ప్రతిష్ఠించారు.

నేటి కార్యక్రమాలివే..

అయోధ్యలో బాలరాముని ప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట (అభిజిత్ లగ్నం) వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విష్ణు సహస్రనామం, సంక్షిప్త రామాయణం, రామరక్షా స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణతో పాటు స్వామికి సువర్ణ పుష్పార్చన ఉంటుంది. సాయంత్రం ప్రతి ఇంటి వద్ద, దేవాలయాల్లో ఐదు దీపాలు వెలిగించాలి, రామనామ జపం వీలైనంత వరకు చేసుకుంటే మంచిది.

- ఐంకుపల్లి శేషాచార్యులు, అర్చకులు, శ్రీకోదండరామాలయం, శ్రీకాకుళం

రెండు శతాబ్దాల కోదండరాముడు...



కళింగపట్నంలోని కోదండరామస్వామి ఆలయం

గార: పవిత్ర వంశధార నది ఒడ్డును కళింగ పట్నంలో రెండు శతాబ్దాల కిందట నిర్మించిన కోదండ రామస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయంలో సీతాసమేత కోదండ రామస్వామి వారు ఆనాటి నుంచి కూడా నిత్య పూజలు అందుకుంటూ భక్తులను అనుగ్రహిస్తూ ఉన్నారు. చక్కనైన స్వామి మూలవిరాట్‌తో పాటు ఉత్సవ మూర్తులు ఇక్కడ ఉన్నాయి. ప్రస్తుతం దేవ దాయశాఖ అధీనంలో ఉన్న ఈ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవ కాశం ఉంది. ఆదిశగా చర్యలు తీసుకుని మన వారసత్వ సంపదలను పరిరక్షించుకోవచ్చని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అలాగే కళింగపట్నంలో శ్రీరా మానుజ జీయర్ స్వామివారు 1972లో ప్రతిష్ఠించిన రామకోటి స్తంభం కళింగపట్నం నడిబొడ్డులో నాటి చరితకు సాక్ష్యంగా నిలుస్తోంది.

జమిందారులు కాలం నాటి ఆలయం..



సీతారాముల విగ్రహాలు

నరసన్నపేట: స్వాతంత్ర్యం రాకముందు జమిందారుల కాలంలో నరసన్న పేట మండలం మాకివలసలో సీతారామ స్వామి ఆలయం దేదీప్యమానంగా విరాజిల్లిందని గ్రామస్థులు చెబుతున్నారు. నాటి జమిందారులైన కాపవరపు పాపమ్మ 1903లో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శిలాఫలకాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రాంగణంలో రంగనాథ స్వామి, లక్ష్మీనారాయణ స్వామి, వినాయకుని ఆలయం, సరస్వతి దేవి ఆలయాలు ఉన్నాయి. నాటి నుంచి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలుగా కాపవరపు వంశీయులే ఉంటున్నారు. మాకివలస సీతారామ స్వామి ఆలయంలో 1935 వరకు తీర్థాలు, వివాహాలు కూడా జరిగేవని గ్రామస్థులు చెబుతున్నారు. దేవాలయాన్ని ఈ వంశీయులే 2010లో జీర్ణోద్ధరణ చేసి కొత్త విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఆలయానికి భూములను దాతలు దానం చేశారు. నిర్వహణకు భూములున్నా, ఆదాయం లేకపోవడంతో గ్రామస్థుల సహకారంతోనే ఆలయంలో ధూపదీప నైవేద్యాలు నిర్వహిస్తున్నారు.

నువ్వలరేవులో 300 ఏళ్ల నుంచి...

వజ్రపుకొత్తూరు: నువ్వలరేవులో సుమారు 300 ఏళ్ల నాటి రామాలయం ఉంది. ఈ గ్రామంలో ఉండే కేవిటీ కులస్థులు ఒడిశా నుంచి ఉపాధి కోసం ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా శ్రీరాముడి భక్తులు కావడంతో అప్పట్లో గుడి నిర్మించి పూజలు చేసేవారు. 1991లో ఈ గుడిని పునర్నిర్మాణం చేపట్టారు. ప్రతిఏటా శ్రీరామనవమి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. శనివారం, సోమవారాల్లో భజన సంకీర్తనలు చేస్తుంటారు. గ్రామంలో ఏ కార్యక్రమం తలపెట్టినా గ్రామదేవత బృందావతి, శ్రీరామాలయాల్లో పూజలు చేసిన తరు వాతనే కార్యక్రమాలు ప్రారంభించడం ఇక్కడి ఆన వాయితీ. ఆలయానికి ఎదురుగా భారీ అభయాంజనేయ స్వామి విగ్రహం ఆకట్టుకుంటోంది. గ్రామం ముఖద్వారం శ్రీరాముడు వనవాసానికి వెళ్లే చిత్రాలతో ఏర్పాటు చేశారు.

ఇచ్ఛాపురంలో 150 ఏళ్ల నాటి రామాలయం



కోదండరామస్వామివారు



ఇచ్ఛాపురంలో పురాతన రామాలయం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురంలోని కోదండ రామాలయానికి 150 ఏళ్ల చరిత్ర ఉంది. అప్పట్లో జమిందార్లుగా ఉన్న ప్రత్తి వంశీకులు తమ కులదైవం శ్రీరామ చంద్రుడిని నిత్యం పూజించేందుకు ఆలయం నిర్మించారు. వందేళ్లుగా ఇక్కడ ఏటా చైత్ర శుద్ధపాడ్యమి నుంచి శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తు న్నారు. ఆలయంలో సీతా, లక్ష్మణ, సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలు కొలువు దీరాయి. రాముల వారికి ఎడమ వైపున నాలుగుచేతులతో చిరునగువులు చిందించే శ్రీరాజలక్ష్మి దేవి భక్తులను కరుణిస్తుంటారు. ఈ అమ్మవారి కుడి హస్తం అభయమిస్తూ వామహస్తం ధనరాసులను కురిపించేలా చూపుతూ ఎగువన రెండు చేతులలో కలువ మొగ్గలను ధరించి అపురూపంగా దర్శనమిస్తుంటారు. కుడివైపున ప్రసన్నాంజనేయ స్వామి పూజలందుకుంటున్నారు. పురాతనమైన ధ్వజ స్తంభం 1968 గాలివానకు శిథిలమైపోగా 1992లో నూతన ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. గతంలో ప్రత్తి గురునాథరావు ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఈ ఆలయానికి ప్రత్తి లక్ష్మి ధర్మకర్తగా సేవలందిస్తున్నారు.







పోలాకి, టెక్కలి, శ్రీముఖలింగం గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహిస్తున్న రామ భక్తులు

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో ఆదివారం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. శోభాయాత్రలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని భక్తిని చాటుకున్నారు.

-ఆంధ్రజ్యోతి బృందం







రణస్థలం, సోంపేట, కవిటిల్లో శోభాయాత్ర నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, చిన్నారులు, యువకులు

నేడు ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు



పలాస సీతారామాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించిన దృశ్యం

పలాస: అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం సందర్భంగా రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలాస రైల్వే స్టేషన్‌ను విద్యుద్దీపాలతో అలకంరించారు. అలాగే సీతారామాలయాన్ని నిర్వాహకులు ప్రత్యేక అలంకరణ చేసి భారీ శ్రీరాముడి ప్లెక్సీని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకాలు, హోమాలు నిర్వహించడంతో పాటు అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ లైవ్‌ను తిలకించేందుకు భారీ స్ర్కీన్ మందిర ఆవరణలో ఏర్పాటు చేశారు. ● **పాతపట్నం:** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం వివిధ కార్య క్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పట్టణంలో ప్రధాన మార్గా న్ని జైశ్రీరామ్ జెండాల తోరణాలను ఏర్పాటు చేశారు. యెరుకోల గ్రౌండ్స్‌లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీరామ పాదుకాపూజ మహోత్సవం, అష్టోత్తర పూజలు ఏర్పాటు చేస్తున్నారు. ● **టెక్కలి:** అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సీతాపురం గ్రామంలోని ప్రసన్న సీతారామాంజనేయ స్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామనామ సంకీర్తన, అయోధ్య ప్రతిష్ఠ కార్యక్రమాలు ప్రత్యక్ష ప్రసారాల ఏర్పాట్లు, అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు. ● **టెక్కలి రూరల్:** రావివలస శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు శ్రీరామచంద్ర మూర్తి తిరువీధి, 9.30 గంటలకు సీతారాముల కల్యాణం నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం చేపట్టనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ● **నరస న్నపేట:** అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ఠ నేపథ్యంలో పట్టణంలో శోభాయాత్రను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జైశ్రీరామ్ నామ నినాదాలతో పట్టణంలో ఊరేగింపుతో పాటు కొత్తబస్టాండ్ వద్ద శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. పంచా యతీ కార్యాలయం నుంచి దేశవానిపేట శ్రీరామమందిరం వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ● **మందస:** అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠ నేపథ్యంలో మందసలో సోమవారం చేపడుతున్న శోభా యాత్రను విజయవంతం చేయాలని అర్చకులు రవి శర్మ కోరారు. మెయిన్‌రోడ్డు కన్యకపరమేశ్వరి వైశ్య భవనం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని, కళాకారులచే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

లెనిన్ ఆశయాలను కొనసాగించాలి



లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

పలాసరూరల్: సమ సమాజ నిర్మాణానికి ఆద్యుడు లెనిన్ అని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మామిడిపల్లిలో మార్క్సిస్ట్ నాయకుడు లెనిన్ శతజయంతి వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. లెనిన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడి విధానాలపై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ జిల్లా నాయకుడు మద్దిల రామారావు, రాష్ట్ర నాయకులు పి.నాగేశ్వరరావు, ఏఐకేఎం జిల్లా నాయకులు వంకల అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో బయల్పడిన శివలింగం



జలుమూరు: వెంకటాపురం పంచాయతీ బక్కిరి కొండ వద్ద జరుగుతున్న మట్టి తవ్వకాల్లో ఆదివారం ఉదయం శివలింగం బయట పడింది. దీంతో స్థానికులు శివలింగాన్ని శుభ్రపరచి పూజలు చేసి పందిరి ఏర్పాటు చేశారు. శివలింగాన్ని చూసేందుకు పరిసర గ్రామాల ప్రజలు తరలి వస్తున్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

నరసన్నపేట: బొరిగివలసకు వెళ్లే మార్గంలో దుకాణం ముందు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఆదివారం పంచాయతీ అధికారులు తొలగించారు. బెర్ములను ఆక్రమించి సీసీ నిర్మాణాలు చేపట్టరాదని ఈవో చిన్నారావు హెచ్చరించారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి చేయూత

పలాసరూరల్: మాకనపల్లి గ్రామానికి చెందిన జుత్తు కృష్ణారావు ఇటీవల మృతి చెందడంతో సహచర విద్యార్థులు ఆదివారం ఆయన కుటుంబానికి రూ.60 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ● **వజ్రపుకొత్తూరు:** జోలకుపాడు గ్రామానికి చెందిన ఉప్పాడ కామమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఉద్దానం హెల్పింగ్ సొసైటీ సభ్యులు రూ.10వేలు అందించారు. మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు అంబటి కృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలి

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



పలాస: వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఆదాయం పెరగలేదని, కొత్త ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. టీడీపీ హయాంలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలు అందించేవారమని, ప్రస్తుతం వాటన్నింటికీ తూట్లు పొడిచారని ఆరోపించారు. బలహీన వర్గాలే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం దాడులు చేస్తోందన్నారు. దళితులపైనా దాడులు ఆగలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి ఇంటికి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.

పాతపట్నంలో అచ్చెన్నాయుడు



అచ్చెన్నకు స్వాగతం పలుకుతున్న నేతలు

పాతపట్నం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదివారం పాతపట్నంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ క్యాడర్ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పార్టీ నాయకులను ఆయన ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు సైలాడ సతీష్, నేతలు మడ్డు రామారావు, కలమట భుజంగరావు, నల్లి లక్ష్మణ, రాజారావు, ఆక్కంద్ర సన్యాశి పాల్గొన్నారు.

84 కిలోమీటర్ల షిర్డీసాయి భక్తుల పాదయాత్ర

జలుమూరు: వంద అడుగుల సాయికోటి మహాస్థూపం 22వ వార్షికోత్సవం సందర్భంగా షిర్డీసాయి సేవాశ్రమం చల్లవానిపేట నుంచి ఆనందపురం షిర్డీసాయి సేవాశ్రమం వరకు 84 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సాయి గురు దుంగ వీర్రాజు తెలిపారు. చల్లవానిపేట నుంచి ఆదివారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర 5 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కంబకాయి రోడ్డు విస్తరణకు మార్కింగ్



నరసన్నపేట: కంబకాయి జంక్షన్ నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణకు ఆదివారం ఆర్ అండ్‌బీ, పంచాయతీ అధికారులు మార్కింగ్ చేశారు. పట్టణంలో భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య పెరిగిన నేపథ్యంలో హైవేకి సులువుగా చేరుకునేలా కంబకాయి జంక్షన్ వద్ద 30 అడుగులు కొంత మేరకు అక్కడి నుంచి 40 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ రాజశేఖర్ అన్నారు. రోడ్డు విస్తరణకు సహకరించాలని, మార్కింగ్ ప్రదేశాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని భవన యజమానులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఈవో చిన్నారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రతిభ

టెక్కలి రూరల్: రావివలస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మార్పు నారాయణమూర్తికి జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు. హైదరాబాద్‌కు చెందిన కళా నిలయం సంస్థ వారు ఈనెల 20న నిర్వహించిన దర్శకుడు బాపూ జన్మదినోత్సవ వేడుకల్లో సినీ దర్శకుడు, రచయిత తనికెళ్ల భరణి చేతుల మీదుగా జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌తో పాటు బాపూ చిత్రకళ అవార్డును అందించారు. 'బాపూ కళాసేవ' అనే అంశంపై జరిగిన చిత్ర లేఖనం పోటీల్లో నారాయణమూర్తి ప్రతిభ కనబరచడంతో అవార్డును అందించారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని గ్రామోత్సవం

జలుమూరు: దక్షిణకాశీ శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుష్య శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఆసీనులను చేసి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు అందించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి.ప్రభాకరరావు, అర్చకులు నారాయణమూర్తి, శ్రీకృష్ణ, శివ, చైతన్య అప్పారావు, యోగి తదితరులు పాల్గొన్నారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కొనసాగుతున్న ధిక్కార స్వరం

పాతపట్నం: ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై ఆ పార్టీ నాయకుల్లో ధిక్కార స్వరం కొనసాగుతోంది. ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశానికి పలువురు నేతలు గైర్హాజరే దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన నియోజకవర్గ పరిశీలకుడు, ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహిం చారు. ఈనెల 27న భీమిలిలో నిర్వహించనున్న రీజనల్ స్థాయి సమావేశానికి పార్టీ నేతలను సంసిద్ధం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో హిరమండలం, కొత్తూరు ఎంపీపీలు, పాతపట్నం, ఎల్ఎన్ పేట జడ్పీటీసీలు వారి అనుచరులు గైర్హాజరైనట్లు సమాచారం. దీంతో పార్టీలో ఏర్పడిన సంక్షోభం కొనసాగుతోందనే సంకేతాలను ఇచ్చారని పార్టీ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నాయి. పార్టీ అధినేతతోనే అమీతుమీ తేల్చు కొనేందుకు ఆ పార్టీ నాయకులు సిద్ధపడుతున్నట్లు సమాచారం. వీరంతా గైర్హాజరు కావడంతో ఎమ్మెల్యే వర్గం ఆందోళన నెలకొంది.

నాణ్యమైన విద్యను అందించాలి

నరసన్నపేట: ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేటు పాఠశాలలు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలలు (ఆప్సా) డెమొక్రటిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపూడి మోహనరావు కోరారు. ఆదివారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో అప్సా జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఆరంగి గోవిందబాబు, కూన శ్రీకాంత్, మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు.

పిల్లలను చదివించాలి

కోటబొమ్మాళి: పిల్లలను చదివించడం ద్వారా జీవన ప్రమాణాలు పెరిగేలా అందరూ కృషి చేయా లని యాదవ ఉద్యోగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు డొక్కర ధనుంజయరావు అన్నారు. ఆదివారం కొత్తపేటలో యాదవ విద్యా వన చైతన్య సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, యాదవ నాయకలు, ముద్ద రామదాసు, బొడ్డు చెంచులు, బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

మార్చి 9,10 తేదీల్లో పౌరహక్కుల సంఘం 50 వసంతాల సభ

కాశీబుగ్గ: రెండు తెలుగు రాష్ట్రాల పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలు మార్చి 9, 10 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవనంలో నిర్వహించ నున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రత్తి దానేష్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గ తాళభద్ర గ్రామ సమీపంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామారావు, వెంకట్రావు, పూర్ణ, కృష్ణ పాల్గొన్నారు.







ABN ఆంధ్రజ్యోతి
ఏబీఎన్- ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి
మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

కారు బోల్తాపడి నలుగురికి గాయాలు

పలాస: జాతీయరహదారి కొబ్బరిచెట్లూరు సమీపంలో ఆదివారం కోల్‌కత్తా నుంచి విశాఖ వైపువెళ్తున్న కారు బోల్తా పడింది. దీంతో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.గాయపడినటకీర్, వస్రాన్ షేర్, పిల్లలు నపీయ, హసీయాలకు108 సిబ్బంది ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి ప్రథమచికిత్స అందించారు. కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఒడిశా మద్యం స్వాధీనం

పాతపట్నం: శ్రీకాకుళం రూరల్ మండలంలోని పెద్దపాడు గ్రామానికి చెందిన ఇద్దరు ఒడిశా మద్యం సీసాలు ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తూ ఆదివారం పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ.4860లు విలువ గల ఆరు మద్యం సీసాలు,ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మహమ్మద్ యాశిన్ తెలిపారు.పెద్దపాడుకు చెందిన మరో ఇద్దరు రూ.4320 విలువచేసే ఆరు ఒడిశా మద్యంసీసాలతో పట్టుబడ్డారు. నిందితుల నుంచి పట్టుబడిన మద్యం సీసాల తరలింపునకు వినియోగించిన ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మహమ్మద్ యాశిన్ తెలిపారు.

రామకృష్ణాపురంలో నాలుగు పూరిళ్లు దగ్ధం

జలుమూరు: రామకృష్ణాపురంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో జామి రమణమ్మ, జామాన మల్లేసు, జె.అసిరినాయుడు, జె.కృష్ణలకు చెందిన పూరిళ్లు కాలిపోయినట్లుగ్రామస్థులు తెలిపారు. అర్ధరాత్రి ప్రమాదం జరగడంతో సామాన్లను తీసేందుకు అవకాశం లేకుండాపోయిందని, కట్టుబట్టలతో మిగిలామని బాధితు లు వాపోయారు. ప్రమాదం ఎలా జరిగిందో తెలియరాలేదు. సమాచారం తెలుసుకున్న నరసన్నపేట అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. వీఆర్వో గోపి తహసీల్దార్ బి.సత్యంకు సమాచారం అందించారు. అగ్నిప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదివారం పరామర్శించారు. ఒక్కో బాధిత కుటుంబానికి 25 కేజీలు బియ్యం, దుప్పట్లు, వస్త్రాలు, వంట పాత్రలు అందించారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగాన సత్యన్నారాయణ, తౌడు, కింజరాపు సత్యం పాల్గొన్నారు.

25న జాతీయ ఓటరు దినోత్సవం

కలెక్టరేట్: ప్రతి ఒక్కరికీ ఓటు ప్రాధాన్యం తెలిసేలా ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ ఎం.నవీన్ ఒక ప్రకటనలోతెలిపారు.14వ జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున 'నథింగ్ లైక్ ఓటింగ్, 'ఐ ఓట్‌ఫర్‌ష్యూర్' నినాదాలతో ప్రతిఓటరు ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా, బూత్‌స్థాయిలో యువత, సీనియర్ సిటిజన్లకు ఓటరు దినోత్సవ ఆవశ్యకతను తెలియజేయాలని కోరారు.పోలింగ్‌బూత్‌ల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో కొత్తగా నమోదైన ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేయాలని, ఏఈఆర్వోలు, ఈఆర్వోలు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగస్వాములమయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

24న బకాయిలకోసం నిరసన

● యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్‌కుమార్



మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

అరసవల్లి: ఆర్థిక బకాయిల విడుదల కోసం ఈనెల 24న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అప్పటికీ విడుదలకాని పక్షంలో ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు కలెక్టరేట్ వద్ద నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎల్.బాబూరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28న రాజమండ్రిలో పాత పెన్షన్ సాధనకు నినదిద్దాం పేరుతో సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాలయ్య, బి.ధనలక్ష్మి, కోశాధికారి బి.రవికుమార్, జిల్లా కార్యదర్శులు హెచ్.అన్నాజీరావు, బి.శంకరరావు, జి.శ్రీరామచంద్రమూర్తి, పి.సూర్యప్రకాశరావు, జి.సురేష్, వై.వాసుదేవరావు, జి.మాధవరావు, టీవీటీ భాస్కరరావు, పి.మురళీధరరావు, బి.శ్రీను, బి.గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

మూల్యాంకనం బకాయిలు విడుదలచేయాలి

అరసవల్లి:శ్రీకాకుళంలో పదోతరగతి మూల్యాంకనానికి శాశ్వత భవన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, మూల్యాంకనం పెండింగ్ బకాయిలను వెంటనే విడుదలచేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు పరీక్షల విభాగం రాష్ట్ర డైరెక్టర్ దేవానందరెడ్డికి ఆదివారం శ్రీకాకుళంలోని మహిళా ప్రభుత్వ కళాశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇచ్ఛాపురం వంటి దూరప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి ఉపాధ్యాయులు హాజరుకావడం ఇబ్బందికరంగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో మూల్యాంకనా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు కె.దాలయ్య, రాష్ట్రకౌన్సిలర్ పి.అప్పారావు, జిల్లా కార్యదర్శి వై.వాసుదేవరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.గౌరీశ్వరరావు, జిల్లా నాయకులు జగదీశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను అడ్డుకున్న పోలీసులు

సరుబుజ్జిలి : విజయవాడలో సోమవారం తలపెట్టిన అంగన్‌వాడీల దీక్షలకు బయలుదేరుతున్న అంగన్‌వాడీలను ఆదివారం రాత్రి సరుబుజ్జిలి పోలీసులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీల సంఘం మండల అధ్యక్షురాలు కూన జ్యోతిని గోనుపాడులో ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. 41 రోజులుగా సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇటువంటి పరిస్థితుల్లో తమకు సహకరించాలని ఆమె కోరారు. అంగన్‌వాడీలను చలో విజయవాడ కార్యక్రమానికి అనుమతించడం లేదని, ఒకవేళ వెళ్లినా సరే మార్గమధ్యలో పోలీసులు నిలిపివేస్తారని ఎస్ఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గార: అంపోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003లో పదో తరగతి చదివిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. పూర్వవిద్యార్థులంతా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు.

డిజిటల్ పద్ధతిని వినియోగించుకోవాలి

● రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి


మాట్లాడుతున్న దేవానందరెడ్డి

అరసవల్లి: ఉపాధ్యాయులు డిజిటల్ పాఠ్య ప్రణాళికలు వినియోగించి బోధించాలని రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ సాంఘికశాస్త్ర ఉమ్మడిశ్రీకాకుళం ఉపాధ్యాయఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంఘికశాస్త్రం నైతిక విలువ లను పెంపొందించి, ఉన్నతపౌరులుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన నూతన భారత పార్లమెంట్ భవనం నమూనా ఆకట్టుకుంది. ఫోరం తయారు చేసిన టీచింగ్ డైరీ,పాఠశాల రాజ్యాంగం పుస్తకాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో డీఈవో కె.వేంకటేశ్వరరావు, సాంఘికశాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైవీరమణ, బాడానరాజు, జిల్లా ఉప విద్యాశాఖాధికారులు పగడాలమ్మ, విజయ కుమారి, ఉపాధ్యాయ శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య,ప్రధాన కార్యద ర్శులు సురేష్, కృష్ణారెడ్డి, డీసీఈబీ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, రాష్ట్ర నాయకులు మురళి, గుణశేఖర్, అప్పలనాయుడు, కేశవరావు, మక్కా శ్రీనివాసరావు, ఎస్. రమణ, ఎ.రాములమ్మ, భువనేశ్వరి పాల్గొన్నారు.


కొత్తూరు: బాబుష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలమట వెంకటరమణ


జలుమూరు: నగిరికటకంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేస్తున్న బగ్గు రమణమూర్తి


సారవకోట మండలంలోని అవలింగిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న కత్తిరి వెంకటరమణ

రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

● బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పిలుపు

వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతంపాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే జరిగే నష్టాలను ఇంటింటికి వెళ్లి వివరించి కరపత్రాలను అందజేశారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు.

● **ఆమదాలవలస:** మండలంలోని చిట్టివలసలో టీడీపీ నాయకులు బాబుష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకుడు గుజ్జల లక్ష్మణరావు ఆధ్వర్యంలో యువకులు చం ద్రబాబునాయుడు పాలనపైనే భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో నాయకులు మధు, గాంధీ, సురేష్ పాల్గొన్నారు.

● **కాశీబుగ్గ:** రాష్ట్రంలో రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర బీసీసెల్ ప్రధానకార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్ తెలిపారు. పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీ పరిధిలో గల పెంటిభద్రలో పల్లెపల్లెకు టీడీపీ కార్యక్రమం నిర్వహించారు.అ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్నది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి గాలి కృష్ణారావు, సూర్యనారాయణ, ఎస్.రాంబాబు, సత్యం, ఎస్.శ్రీను,నర్సింహులు, కె.యుగంధర్,ఉమాకాంత్, రామకృష్ణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

●**కొత్తూరు:** టీడీపీ బలోపేతమే లక్ష్యంగా శ్రేణులు కష్టపడాలని, రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ తెలిపారు. కొత్తూరులోని కలమట కాంప్లెక్స్‌లో మెట్టూరు బిట్-2, కుంటిభద్ర, వసప, మహర్తాపురం, కొత్తూరుపంచాయతీల టీడీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలోనాయకులు అగతముడిమాధవరావు, కోటేశ్వరరావు, నెల్లి అచ్యుతరావు, ఐదు పంచాయతీల నాయకులు పాల్గొన్నారు.

● **టెక్కలి:** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం జరిగిందని టీడీపీ మండలాధ్యక్షుడు బగాది శేషగిరి తెలిపారు. మండలంలోని ధర్మనీలాపురంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫేస్టోను వివరించారు. కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, ఇప్పిలి జగదీష్, నూక కనకారావు, సాయిరాజ్, బలరాం, పొట్నూరు వినాయకరావు, అప్పారావు, సురేష్, జగన్నాయకులు పాల్గొన్నారు.

● **జలుమూరు:** టీడీపీ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. మండలంలోని నగిరికటకంలో బాబు ష్యూరిటీ-భవిష్యతుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమంలో ఆయన వైసీపీ వైఫల్యాలను ఇంటింటా వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మాజీ సర్పంచ్ భేరి ప్రసాదరావు, నాయకులు బగ్గు గోవిందరావు, కింజరాపు సత్యం, తర్ర బలరాం, పొన్నాడ దాలయ్య, గురుబెల్లి వెంకటరమణ, దుంగ స్వామిబాబు, పంచిరెడ్డి రామచంద్రరావు పాల్గొన్నారు.

● **జలుమూరు (సారవకోట):** టీడీపీ, జనసేనకు ప్రజాదరణ పెరిగిందని, రానున్న ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడం తథ్యమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ తెలిపారు. సారవకోట మండలంలోని బుడితి యూనిట్ పరిధిలో గల అవలింగిలో ఆదివారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి పొన్నాన శంకరరావు, టీడీపీ నాయకులు బోర ధనుంజయనాయుడు, ముద్దాడ లక్ష్మణరావు, ఎస్.శ్యామసుందరరావు, రవి పాల్గొన్నారు.


ఆమదాలవలస: స్టిక్కర్లు ఆవిష్కరిస్తున్న యువకులు


కాశీబుగ్గ: పెంటిభద్రలో మాట్లాడుతున్న కామేశ్వరరావు


టెక్కలి: ధర్మనీలాపురంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వైసీపీని ఇంటికి సాగనంపాలి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్

అరసవల్లి: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, కానీ అప్పులు మాత్రం అమాంతంగా పెరిగాయన్నారు. ఉద్యోగాలు రాలేదు కానీ యువత గంజాయి మత్తులో జోగుతోందన్నారు. మందుబాబులను కూడా నకిలీ మద్యంతో మోసంచేసి ప్రాణాలు తీసేస్తున్నారని ఆరోపించారు. మద్యనిషేధం చేశాకే ఓటు అడుగు తానని చెప్పిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఏం అడుగుతారో తెలియజేయాలన్నారు.

●**బూర్జ:** రాష్ట్రంలోని అన్నివర్గాలను సీఎం జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఆరోపించారు. మండలంలోని డొంకలపర్త, నీలాపురం, అల్లెన, బూర్జల్లో ఆదివారం పర్యటించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆనెపు రామకృష్ణంనాయుడు, కృష్ణ, గణపతి, స్వామినాయుడు, బెనర్జీ, చిన్నంనాయుడు, శ్రీధర్, రాము పాల్గొన్నారు.

● **సరుబుజ్జిలి:** బీసీల వెన్ను విరిచిన దుర్మార్గుడు సైకో సీఎం జగన్మోహన్‌రెడ్డి అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఆరోపించారు. ఆదివారం సరుబుజ్జిలిలో టీడీపీ మండలాధ్యక్షుడు అంబళ్ల రాంబాబు అధ్యక్షతన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరంగా రవికుమార్ మాట్లాడుతూ సైకోపాలనలో ఎంతో మంది బీసీ నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయించారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్‌కార్యదర్శి బోర గోవిందరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు చింతాడ కృష్ణవాసుదేవరావు, జిల్లా తూర్పుకాపు సాధికార కన్వీనర్ పల్లి సురేష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ్వాల సూర్యనారాయణ, బోనాల అప్పారావు, టిడిపి నాయకులు నందివాడ గోవిందరావు, లావేటి పూర్ణారావు, కొర్ను సూర్యనారాయణ, నాగాల మురళీధర్ పాల్గొన్నారు.


సరుబుజ్జిలి: మాట్లాడుతున్న రవికుమార్

ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత లెనిన్


లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుందరలాల్

అరసవల్లి: దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు లెనిన్ నేటికీ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని సీపీఐ సీనియర్ నాయకుడు చాపర సుందరలాల్ తెలిపారు. ఆదివారం శ్రీకాకుళంలోని సీపీఐ కార్యాలయం క్రాంతి భవన్‌లో లెనిన్ వర్ధంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రమజీవులను విప్లవ పథాన నడిపించిన ఘనత లెనిన్ దని తెలిపారు. వర్గ, దోపిడీ రహిత సమాజం కోసం లెనిన్ ఎనలేని సేవలందించారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు డోల శంకరరావు, చిక్కాల గోవిందరావు, మొజ్జాడ యుగంధర్, పట్టణ సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న.శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నాయకుడు అరవింద్, వసంత్, మహిళా నాయకురాలు ప్రభావతి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత శ్రీరాంపురం

కంచిలి: బూరగాంలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీరాంపురం జట్టు విజేతగా, కొరికానపుట్టుగ జట్టు రన్నర్‌గా నిలిచాయి. వారికి ట్రోఫీలతో, నగదు బహుతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి, అప్పారావు, మాజీ సర్పంచ్ గోపినాథ్, తిరుపతిరావు, కె.మీనారావు, బి.డిల్లీరావు, బి.లోకనాథం, రామారావు, గాంధీ, హేమరాజు, వంశీ పాల్గొన్నారు.

'అయ్యప్ప ఆలయానికి సహకరించాలి'

ఆమదాలవలస: చింతలపేటలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప ఆలయానికిదాతలు సహకరించాలని స్థల దాతలు పేడాడ వెంకటరమణ మూర్తి, పేడాడ మల్లేశ్వరరావు కోరారు.ఈ మేరకు చింతలపేటలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామంలో 30 సెంట్ల స్థలంలో ఇప్పటివరకూ ఆలయ నిర్మాణానికి రూ. 24 లక్షల ఖర్చుపెట్టామని తెలిపారు. నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు.

దోమాంలో రక్తదాన శిబిరం

ఎచ్చెర్ల: మండలంలోని దోమాంలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 15మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఎన్ని లింగరాజు, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ రామచంద్రరావు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు ఇన్‌చార్జి బోయిన నర్సింహమూర్తి, దోమాం భజన మండలి కన్వీనర్ నీలయ్యరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా ఆదిత్యుని కల్యాణం


ఆదిత్యునికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అరసవల్లి: అరసవిల్లి సూర్యనారాయణ (ఆదిత్యుని) స్వామివారికి ఆదివారం వైభవంగా కల్యాణం నిర్వహించారు. పుష్య శుద్ధ ఏకాదశి పురస్కరిం చుకుని ఆలయ అనివెట్టి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించినట్లు ఈవో హరిసూర్యప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి పాల్గొన్నారు.

ఆదిత్యుని ఆదాయం రూ.3.49లక్షలు

అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామివారికి ఆదివారం రూ.3,49,027ల ఆదాయం లభించింది.టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.1,34,500, విరాళాల ద్వారా రూ.52,527, ప్రసాదాల రూపంలో రూ.1,62,000 లభించినట్లు ఈవో హరిసూర్యప్రకాష్ తెలిపారు.

ఘనంగా తులసమ్మకు పూజలు

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి కూడలిలో వెలసిన ధనరాజు తులసమ్మకు ఆదివారం శాసనం, జగన్నాథపురంతో పాటు సమీపంలోగల ఒడిశా నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. గంటలు తరబడి క్యూలో నిలబడి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నేడు త్రినాథస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు

ఇచ్ఛాపురం:పట్టణంలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న త్రినాథస్వామి మందిరంలో అయోధ్య భవ్యమందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ శుభముహూర్త ఘడియల్లో ఆలయం వద్ద బాలరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్ఈబీ సీఐగా విజయలక్ష్మి

రణస్థలం : రణస్థలం ఎస్ఈబీ సీఐగా విజయలక్ష్మి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఈబీ సీఐగా పనిచేసిన కిరణ్ మణేశ్వరి చోడవరం బదిలీపై వెళ్లారు. గజపతినగరం ఎస్ఈబీ పనిచేసిన విజయలక్ష్మి రణస్థలం వచ్చారు.

రాముడి ప్రతిష్ఠోత్సవానికి ఆహ్వానం

రణస్థలం:మండలంలోని గొర్లెపేట గ్రామానికి చెందిన మహంతి సత్యంనారాయణకు సోమవారం అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రతిష్ఠోత్సవానికి ఆహ్వానం అందింది. వీహెచ్‌పీ నుంచి ఆహ్వాన పత్రికను పంపినట్లు మహంతి సత్యంనారాయణ తెలిపారు. అయోధ్య రామాలయ నిర్మాణానికి లక్ష విరాలంగా ఇచ్చినట్లు చెప్పారు. వయస్సు రీత్యా ప్రతిష్ఠ కార్యక్రమానికి వెళ్లలేక పోతున్నానని తెలిపారు.

రామయ్యపుట్టుగలో ప్రకాష్‌కు నివాళి

కవిటి:టీడీపీ నాయకుడు బి.ప్రకాష్ జయంతి పురస్కరించుకుని ఆదివారం రామయ్యపుట్టుగలోని ఆయన సమాది వద్ద ఎమ్మెల్యే బెందాళం అశోక్, నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు మణిచంద్ర ప్రకాష్, బామారావు రౌళో, ఎస్‌వీ రమణ, రమేష్, రంగారావు పాల్గొన్నారు.

కళావేదిక నిర్మాణానికి శంకుస్థాపన

కంచిలి: మండలంలోని బూరగాం ఉన్నత పాఠశాలలోఎంపీ ల్యాండ్స్ రూ.ఐదులక్షలతో కళావేదిక నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపనచేశారు. హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన బొడ్డు అప్పారావు, ఎం.ప్రేమ్‌కుమార్, సర్వేశ్వరరావు, కప్ప గోపినాద్, తిరుపతిరావు, కె.మీనారావు, బిడిల్లీరావు, లోకనాదం,రామారావు, గాంధీ, హేమరాజు, వంశీ పాల్గొన్నారు.

టీడీపీకి అండగా ఉండాలి

కవిటి:టీడీపీకి అండగాఉండి చంద్రబాబుకు ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. ఆదివారం గోవిందపుట్టుగలో సామంతు కుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ టీడీపీ పేద, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు.అనంతరం ఎమ్మెల్యేకు సన్మానించారు.

వాలీబాల్ పోటీలకు అభిరామ్ ఎంపిక

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన బి.అభిరామ్ ఆంధ్రా వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడని డీఎస్‌డీవో కె.శ్రీధరరావు తెలిపారు. ఈనెల 31 నుంచి జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆమదాలవలసలో వికసిత్ భారత్

ఆమదాలవలస: పట్టణంలోని లక్ష్మీనగర్ మునిసిపల్ షాపింగ్‌కాంప్లెక్స్ ఆవరణలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమగ్ర వివరాల బ్రోచర్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమ న్వయకర్త పి.సూరపునాయుడు, కమిషనర్ ఎం.రవిసుధాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పి.గడ్డెయ్య, కోశాధికారి రాజేష్, ఉపాధ్యాయ విభాగ సమన్వయకర్త వెంకటరావు, పార్టీ మండలాధ్యక్షులు స్వాతి పాల్గొన్నారు.


తుప్పలు, డొంకలతో దర్శనమిస్తున్న పార్క్



పాడైన పార్క్ గేట్లు, గోడలు


ముళ్లపొదల మధ్య బెంచీ

ముళ్లపొదలు..పిచ్చిమొక్కలు

● ఇదీ ఆమదాలవలసలోని అమరావతి పార్క్ దుస్థితి

ఆమదాలవలస:ఆమదాలవలస మునిసిపాలిటీలోని బీఆర్‌నగర్ గల అమరావతి పార్క్ నిర్వహణ గాడితప్పింది. ప్రధానంగా ముళ్లపొదలు, పిచ్చి మొక్కలతో నిండి పోవడంతో సందర్శకులు లోపలికి వచ్చేందుకు భయాందోళన చెందుతున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతితోపాటు ఆ పేరుతో ఉన్న ఏ ప్రాంత అభివృద్ధి అయినా జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్‌నగర్ వాసులు ఆరోపిస్తున్నారు.

మునిసిపాలిటీ పరిధిలో రైల్వే ట్రాక్‌కు ఆనుకొని 15 ఏళ్ల కిందట బొడ్డేపల్లి రాజగోపాలరావునగర్ పేరుతో ఓ గృహ సముదాయం ఏర్పడింది. మునిసిపాలిటీకి పన్నులు చెల్లిస్తున్నా ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు, మౌలిక వసతులకల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని విమర్శలొస్తున్నాయి.ఈ నేపథ్యంలో మౌలిక సవుతులు, అభివృద్ధి మాట ఎలా ఉన్నా 2018లో అప్పటి మునిసిపల్ చైర్మన్ తమ్మినేని గీత, రాష్ట్ర ప్రభుత్వవిప్ కూన రవికుమార్ బీఆర్‌నగర్‌లో అమరావతి పేరుతో ప్రజల సందర్శనార్థం ఓ పార్క్‌ను ఏర్పాటు చేశారు. మొదట్లో మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఈ పార్క్ నిర్వహ ణకు శ్రద్ధచూపడంతో సాయంత్రం వేళ ఇక్కడ ప్రజలకు సేదతీర్చు కోవడానికి అనుకూలంగా ఉండేది. అయితే 2019లో రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం, మునిసిపల్ అధికా రులు అమ రావతి పార్క్‌పై దృష్టిసారించలేదు. ఈ నేపథ్యంలో పార్క్ ముళ్లపొదలు, పాముల పుట్టలతో నిండిపోయింది. దీంతో ఇక్కడ ప్రజలకు సాయంత్రం సేదదీరడానికి అవకాశం లేకుండాపోయింది.